క్లుప్తంగా

'డబుల్' ఇళ్లను అందించాలి



ధర్పల్లి: నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు అందించాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం ధర్పల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట వారు నిరుపేద కుటుంబాలతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రభుత్వం స్పందించి నిరుపేదల సొంత ఇంటి కలను నెరవేర్చాలని కోరారు. లేదంటే లబ్ధిదారులతో కలిసి ఇళ్లను ఆక్రమిస్తామని హెచ్చరించారు. నాయకులు రమేష్, దామోదర్, లింబాద్రి, కిషోర్, అనిశ్, సాయినాథ్, గంగామణి, స్వరూప, రజనీ పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాలి



ఇందల్‌వాయి: గ్రామాల్లో పారిశుధ్య పనులను సక్రమంగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి తరుణ్‌కుమార్ ఆదేశించారు. మండలంలోని ఇందల్‌వాయి గ్రామంలో డీపీవో బుధవారం పర్యటించారు. ఎస్సీ బాలుర సంక్షేమ వసతి గృహంతో పాటు గ్రామంలో పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున పంచాయతీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎంపీడీవో అనంత్‌రావు, ఎంపీవో రాజ్‌కాంత్, సిబ్బంది ఉన్నారు.

సిర్‌పూర్‌లో ఆయిల్‌పామ్ ప్లాంటేషన్ డ్రైవ్



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని సిర్‌పూర్ గ్రామంలో మెగా ఆయిల్‌పామ్ ప్లాంటేషన్ డ్రైవ్‌లో భాగంగా బుధవారం రైతు ఆదే ప్రవీణ్‌కుమార్ వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్‌పామ్ మొక్కలు నాటారు. ఈసందర్భంగా రైతు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. ఈ పంటకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు అందిస్తుందని, అంతర పంటల నిర్వహణకు ఎకరానికి రూ.4200 చొప్పున నాలుగేళ్ల వరకు ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఇతర రైతులు కూడా ఆయిల్‌పామ్ పంట సాగుకు మొగ్గు చూపాలని కోరారు. ప్రీ యూనిక్ కంపెనీ ఇన్‌చార్జి గణేష్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

అమరవీరులకు ఘన నివాళి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలకేంద్రంలో బుధవారం సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో 'విద్యుత్ అమరవీరులకు' ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి, వారి పోరాటాలను కొనియాడారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి సీఎం చంద్రబాబు తీసుకువచ్చిన విద్యుత్ సంస్కరణలను వ్యతిరేకిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో 'విద్యుత్ ఉద్యమం' నిర్వహించినట్లు తెలిపారు. కానీ ఉద్యమంపై పోలీసులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు మృతి చెందగా.. లాఠీచార్జీలో అనేకమంది తీవ్రంగా గాయపడ్డారన్నారు. నాటి ఘటనను గుర్తుచేసుకుంటూ మృతిచెందిన వారికి నివాళులు అర్పించామన్నారు. నాయకులు సాయాగౌడ్ నాయకులు దండు గంగమల్లు, దండు మహేష్, అగ్గు చిన్నయ్య, అగ్గు ఎర్రన్న, తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



మోపాల్: మండలకేంద్రంలోని కేజీబీవీలో బుధవారం ఎస్‌పీడీ కార్యాలయం ముట్టడి పోస్టర్లను ఐఎఫ్‌టీయూ నాయకులు ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ... కేజీబీవీ, యుఆర్ఎస్, మోడల్ స్కూల్ నాన్ టీచింగ్, వర్కర్లకు కనీస వేతనాలు అమలుచేయాలని, ఖాళీ పోస్టులను భర్తీచేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈనెల 30న హైదరాబాద్‌లోని ఎస్‌పీడీ కార్యాలయం ముట్టడి నిర్వహించనున్నట్లు తెలిపారు. సుమలత, లక్ష్మి, పుష్పలత, ప్రేమ, వాసుకి, సంతోషి, సుజాత, సరోజ, మంజులపాల్గొన్నారు.

కార్పొరేషన్‌లో అధికారులు లేని పాలన

- సానిటేషన్ విభాగంలో ముఖ్య అధికారుల పోస్టులు ఖాళీ
- పట్టించుకోని ఉన్నతాధికారులు



మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం

నిజామాబాద్‌అర్బన్: నగర మున్సిపల్ కార్యాలయంలో ముఖ్యమైన సానిటేషన్ విభాగంలో అధికారులు లేకుండానే పాలన కొనసాగుతోంది. అయినా ఖాళీ పోస్టుల భర్తీకి ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడం లేదు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులే ముఖ్యమైన విభాగాల్లో కొనసాగుతున్నారు. కానీ కిందిస్థాయిలో సిబ్బంది పనితీరును పర్యవేక్షించి ఆదేశాలు ఇచ్చేవారు మాత్రం లేకపోవడంతో పాలన గాడితప్పుతోంది.

కార్పొరేషన్ రిపోర్ట్

ఇదీ పరిస్థితి..

మున్సిపల్ కార్యాలయంలో సానిటేషన్ విభాగం అతి ముఖ్యమైనది. దీని పరిధిలోని పరిశుభ్రత, చెత్త సేకరణ, ఆరోగ్య భద్రత పర్యవేక్షించే విభా గాలకు ముఖ్యమైన అధికారులు లేకపోసిపోతుంది. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ పోస్టు ఖాళీగా ఉంది. సానిటేషన్ సూపర్‌వైజర్ పోస్టు ఖాళీగా ఉంది. సానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఏడుగురు ఉండాల్సి ఉండగా.. కేవలం ఇద్దరు మాత్రమే కొనసాగుతున్నారు. హెల్త్ అసిస్టెంట్లు ఐదుగురు ఉండాల్సి ఉండగా.. నలుగురు కొనసాగుతున్నారు. వీరందరూ కూడా ఔట్‌సోర్సింగ్ పద్ధతిన పనిచేస్తున్న వారే ఉన్నారు. ప్రతిరోజు చెత్త సేకరణ, పరిశుభ్రత చేపట్టడంలో 1230 మంది వర్కర్లు పనిచేస్తున్నారు. నగరంలోని 60 డివిజన్లలో సిబ్బంది పనిచేస్తుండగా, ప్రతిరోజు పర్యవేక్షించాల్సిన ముఖ్యమైన అధికారులు అందుబాటులో లేరు. ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో పరిసరాల శుభ్రత, చెత్తసేకరణ, పారిశుధ్య పనులు పకడ్బందీగా నిర్వహించాలి. పైస్థాయి అధికారులు లేకపోవడంతో కిందిస్థాయి సిబ్బంది పనులు సక్రమంగా పనిచేయడంలేదని పలువురు పేర్కొంటున్నారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకే బాధ్యతలు..

ఇటీవల మున్సిపల్ కమిషనర్ మకరందు సానిటేషన్ విభాగంలో గత కొన్నేళ్లుగా పనిచేస్తున్న వారిని బదిలీ చేసి ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని ముఖ్యమైన విభాగాల్లో నియమించారు. రెగ్యులర్ ఉద్యోగులను కాదని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను హెల్త్ సూపర్‌వైజర్లుగా నియమించడంతో వీరికి అధికార బాధ్యతలు తక్కువగా ఉండడం, విధులపై అవగాహన లేకపోవడంతో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ముఖ్యమైన పనులను చేపట్టడంలో ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక అనేక ఇబ్బందులు వస్తున్నాయి. ఈక్రమంలో ఇటీవల అడిషనల్ కమిషనర్‌కు అదనపు బాధ్యతలు కేటాయించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కార్పొరేషన్‌లో ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని నగరవాసులు కోరుతున్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

నిజామాబాద్‌అర్బన్: సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ఉద్యోగ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం సంఘం ఆధ్వర్యంలో వారు నగరంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నా చౌక్ వద్ద ధర్నా చేపట్టారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు మాట్లాడుతూ.. గత సంవత్సరం సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మెలో రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల్లోనే రెగ్యులర్ చేస్తామని, బేసిక్ పే అమలు చేస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. కానీ నేటి వరకు అమలు చేయలేదన్నారు. ఇప్పటికే 169 మంది ఉద్యోగులు వివిధ కారణాలతో ప్రాణాలు కోల్పోయారని అన్నారు. ప్రభుత్వం కూడా ఎలాంటి నష్టపరిహారం చెల్లించలేదన్నారు. 61 సంవత్సరాలు నిండిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్ కూడా ఇవ్వడం లేదన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు అశ్రప్, అంబదాస్, రాజన్న, నగేష్ గౌడ్, ప్రకాష్, విజయ్, గంగమణి, స్వప్న, రాణి, కవిత తదితరులు ఉన్నారు.



నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న సమగ్రశిక్ష ఉద్యోగులు

విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న కవిత

నిజామాబాద్‌అర్బన్: మహిళలు, విద్యార్థినులు తమ పట్ల సమాజంలో జరుగుతున్న దాడులు, లైంగిక వేధింపుల నుంచి రక్షణ కోసం అప్రమత్తతతో ఉండాలని మహిళా శిశు సంక్షేమ సాధికారత కేంద్రం ప్రత్యేక ప్రతినిధి కవిత అన్నారు. జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం ప్రిన్సిపల్ బుద్దిరాజ్ అధ్యక్షతన మహిళా సాధికారతపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాలిక శిశు సంరక్షణ, మహిళా సంరక్షణ, బాల్యవివాహాలను అరికట్టడం వంటి అంశాలలో విద్యార్థులు చైతన్యవంతంగా ఉండాలని అన్నారు. అలాగే తమ ఆత్మ పరిరక్షణ కోసం ఎదిరించేందుకు కూడా సిద్ధంగా ఉండాలని, తమకు కల్పించిన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహిస్తూ సమాజంలో ఉన్న రుగ్మతలను అరికట్టడానికి కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు నరసయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు .

రైతులందరికీ రుణమాఫీ చేయాలి



కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

నిజామాబాద్‌అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులందరికీ రుణమాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం నాయకులు కోరారు. ఈమేరకు వారు బుధవారం నగరంలోని కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్ మాట్లాడుతూ.. రైతులకు వ్యవసాయ రుణాలు మంజూరు చేసేటప్పుడు లేని నిబంధనలు రుణమాఫీలో విధించడం వల్ల 70 శాతం రైతులు రుణమాఫీ పొందలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. వెంటనే ఎలాంటి షరతులు లేకుండా ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలన్నారు. నాయకులు దేవేందర్‌సింగ్, రాజన్న, లక్ష్మి, రామ్‌సింగ్, మురళీకృష్ణ, వడ్డెన్న, రవి, గంగాధర్, పుష్ప శంకర్ నాయక్, మోహన్, స్రవంతి పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో..

నిజామాబాద్‌అర్బన్: అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని టీడీపీ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు దేగం యాదగౌడ్ కోరారు. ఈమేరకు బుధవారం ఆయన కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

'మంచిప్ప లైన్‌మన్‌పై చర్యలు తీసుకోవాలి'

మోపాల్: మండలంలోని మంచిప్ప సబ్‌స్టేషన్ లైన్‌మన్ మురళీ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, లంచాలు ఆశిస్తున్నారని బైరాపూర్ గ్రామ రైతులు ఆరోపించారు. అతడిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వారు విద్యుత్‌శాఖ ఏఈ బాబా శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ట్రాన్స్‌ఫార్మర్లలో సమస్యలు తలెత్తిన ప్రతిసారి ఇబ్బందులు పడుతున్నామని, సమస్యపై మురళీకి ఫోన్ చేస్తే అసభ్యపదజాలంతో తిడుతున్నారన్నారు. ప్రతి పనికి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, డబ్బులు ఇస్తామంటేనే సమస్య పరిష్కారం కోసం వస్తున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారులు విచారణ చేపట్టి అతడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఈవిషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

సంక్షిప్తం

విద్యార్థుల క్షేత్ర పర్యటన



సిరికొండ: మండల కేంద్రంలోని ప్రతిభ హైస్కూల్ విద్యార్థులు బుధవారం క్షేత్ర పర్యటనలో భాగంగా అటవీ ప్రాంతానికి వెళ్లారు. సిరికొండకు సమీపంలోని బొడ్డు మామిడి చెరువును, అటవీ ప్రాంతాన్ని సందర్శించారు. కరస్పాండెంట్ సుంకం హరీష్, హెచ్ఎం అశోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హైదరాబాద్ తరలిన జాగృతి నాయకులు



సిరికొండ: నిజామాబాద్ ఎమ్మెల్సీ కవితకు స్వాగతం పలకడానికి భారత్ జాగృతి నాయకులు బుధవారం హైదరాబాద్‌కు తరలివెళ్లారు. శంషాబాద్ ఏయిర్‌పోర్టులో వారు కవితకు స్వాగతం పలికారు. నాయకు లు మల్లెల సాయిచరణ్, విక్కీ, ప్రేమ్ తదితరులు ఉన్నారు.

విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ



నిజామాబాద్‌నాగారం: వినాయక్‌నగర్‌లో ఏకలవ్యుడి విగ్రహ ఏర్పాటు కోసం బుధవారం ఎరుకల గిరిజన హక్కుల పోరాట ఐక్య సాధన సమితి నాయకులు కోనేరు సాయికుమార్, గంగాధర్, చిన్న సాయిలు భూమిపూజ చేశారు. నాయకులు రమేష్, గంగాధర్, పోశెట్టి, కిరణ్, శేఖర్, యెల్లయ్య ఉన్నారు.

ఉద్యోగాలపై అవగాహన

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని వాగ్దేవి కళాశాలలో బుధవారం ఇండియన్ జ్యూడీషియన్ ఆఫ్ మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంపెనీ సెక్రెటరీ ఉద్యోగాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కంపెనీ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. సెక్రటరీస్ సేవలందించే వారికి ఉన్నతమైన జీతభత్యాలు ఉంటాయన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ



నిజామాబాద్‌నాగారం: నగరంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో బుధవారం బాంసెఫ్ రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్లను బాంసెఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బట్టి చెన్నయ్య ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెప్టెంబరు 1న సంగారెడ్డిలో బాంసెఫ్ 11వ రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నాయకులు రాజమల్లు, సిద్దిరాములు, రమేష్, నాగరాజు, అరుణ్, సంతోష్‌కుమార్ తదితరులు ఉన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



డిచ్‌పల్లి: డిచ్‌పల్లి, మోపాల్ మండలాల్లో బుధవారం జరిగిన పలు శుభకార్యాలకు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి హాజరయ్యారు. బృందావన్‌గార్డెన్స్‌లో కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ చింతల కిషన్ కుమారుడి వివాహ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే కంజర్ గ్రామానికి చెందిన సరికెల శంకర్ కుమారుడి వివాహ వేడుకలకు ఎమ్మెల్యే హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. నాయకులు ముప్ప గంగారెడ్డి, అమృతాపూర్ గంగాధర్, ఇమ్మడి గోపి, ధర్మాగౌడ్, బాగారెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడికి పరామర్శ



సిరికొండ: మండలంలోని తూంపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు పిప్పెర శ్రీనివాస్ తండ్రి ఇటీవల మృతి చెందాడు. దీంతో బుధవారం ఆయనను డీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్కోల్ భాస్కర్‌రెడ్డి పరామర్శించారు. నాయకులు లక్ష్మణ్, మోజీరం, గౌస్, శ్రీధర్, వినోద్, జగన్, బుచ్చన్న, సంతోష్‌నాయక్, చిన్న కొండయ్య, భానుచందర్, మహేందర్, ఎల్లయ్య, బాల్‌సింగ్ ఉన్నారు.

హెల్మెట్లను ధరించాలి

ఎడపల్లి(బోధన్) : ద్విచక్రవాహనదారులు త ప్పనిసరిగా హెల్మెట్లను ధరించాలని పోలీసు లు సూచించారు. మండలంలోని సాటాపూర్ గేట్ వద్ద బుధవారం వాహనదారులకు, యువకులకు బుధవారం ఎడపల్లి పోలీస్ శాఖఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ ఇలియాస్ సైబర్ నే రాలు, హెల్మెట్ ధారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓటీపీ నెంబర్లు గుర్తు తెలియని వ్యక్తులతో పంచుకోవద్దని మొబైల్ ఫోన్లను ఎవరికి ఇవ్వవద్దన్నారు. ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు.

ముప్కాల్‌లో ఫీవర్ సర్వే

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలో బుధవారం వైద్యశాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈసందర్భంగా వైద్య సిబ్బంది ఇళ్లలోని వారి వివరాలను, వ్యాధులతో బాధపడుతున్న వారి వివరాలను నమోదు చేశారు. ఎక్కువగా జ్వరంతో బాధపడుతున్నవారికి మందులను అందజేశారు. సర్వేను ఎంపీవో గౌస్‌మోహీనొద్దీన్ పర్యవేక్షించారు. హెల్త్ సూపర్ వైజర్ పద్మ, సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

రైతు కుటుంబ సర్వే

డిచ్‌పల్లి: మండలంలోని బర్ధిపూర్ గ్రామంలో బుధవారం రైతు కుటుంబాల సర్వే నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారిణి సుధామాధురి తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తోన్న పంట రుణమాఫీలో భాగంగా కుటుంబ సభ్యుల నిర్ధారణ కోసం వివరాలు సేకరించి వ్యవసాయశాఖ రూపొందించిన ప్రత్యేక యాప్‌లో నమోదు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలోని రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ వర్తింపజేసేలా తాము కృషి చేస్తామన్నారు. రుణమాఫీ అందని అర్హులైన రైతులకు రుణమాఫీ అందించేందుకు సర్వే చేపట్టినట్లు తెలిపారు. సెప్టెంబర్ 20 వరకు నిర్ణయించిన తేదీల వారీగా మండలంలోని గ్రామాల్లో సర్వే నిర్వహిస్తామన్నారు.

సానిటేషన్ సిబ్బందికి మాస్కుల పంపిణీ



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని గోల్‌హనుమాన్ సర్కిల్ కార్యాలయంలో సానిటేషన్ సిబ్బందికి బుధవారం మున్సిపల్ కమిషనర్ మకరందు లయన్స్ క్లబ్ సహకారంతో మాస్కులు అందజేశారు. మకరందు మాట్లాడుతూ.. సానిటేషన్ సిబ్బంది భద్రతకు, సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. క్లబ్ జిల్లా చైర్మన్ లింగం, అడిషనల్ కమిషనర్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ సునీల్ పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

భీమ్‌గల్: మండలంలోని పల్లికొండ గ్రామంలో చేపడుతున్న పారిశుధ్య పనులను ఎంపీడీవో సంతోష్ కుమార్ బుధవారం పరిశీలించారు. గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఎంపీడీవో మాట్లాడుతూ.. వర్షకాలం నేపథ్యంలో దోమలు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జీపీ కార్యదర్శికి సూచించారు.

జీజీ కళాశాలలో క్రికెట్ పోటీలు



నిజామాబాద్‌నాగారం: నగరంలోని గిరిరాజ్ కళాశాలలో బుధవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఫిజికల్ సైన్స్, లైఫ్ సైన్స్, కామర్స్‌గ్రూప్, ఆర్ట్స్ గ్రూప్‌లకు మధ్య పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతగా లైఫ్ సైన్సు, రన్నర్‌గా కామర్స్ గ్రూప్‌లు నిలిచాయి. వారికి ప్రిన్సిపాల్ రాంమోహన్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రంగనాథం, అధ్యాపకులు, పీడీ బాలమణి అభినందనలు తెలిపారు.

కళాశాలలో 'వనమహోత్సవం'

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం వనమహోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ రామ్మోహన్‌రెడ్డి, ఎన్‌సీసీ విద్యార్థులు కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు.

అర్బన్‌లో 60వేల సభ్యత్వాలు నమోదు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

సుభాష్‌నగర్: బీజేపీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా నిజామాబాద్ అర్బన్‌లో 60వేల సభ్యత్వాలు నమోదు చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బీఆర్ శివప్రసాద్ పేర్కొన్నారు. ఈమేరకు బుధవారం నగరంలో బీజేపీ కంఠేశ్వర్ మండల అధ్యక్షుడు రోషన్ లాల్‌బోరా అధ్యక్షతన సభ్యత్వ నమోదుపై కార్యశాల నిర్వహించారు. శివప్రసాద్ మాట్లాడుతూ.. సభ్యత్వ నమోదులో ప్రతి కార్యకర్త నూతన ఉత్తేజంతో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రోషన్ మాట్లాడుతూ.. మండలంలో అత్యధిక సంఖ్యలో సభ్యత్వ నమోదు చేసి జిల్లాలోనే నెంబర్ వన్ మండలంగా నిలుస్తామన్నారు. అందరి సహకారంతో సభ్యత్వ నమోదు దిగ్విజయంగా పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ల లక్ష్మీనారాయణ, నాయకులు కోడూరు నాగరాజు, ఆకుల శ్రీనివాస్, సాయిరాం, దేవర్ సంజు, నరేష్, బొబ్బిలి వేణు, దొంతుల రవి, శీల శ్రీనివాస్, తారక్ వేణు, రత్న, మేకల సాయి ప్రవీణ్ పాల్గొన్నారు.

నేడు గురుకుల కళాశాలలో ఖాళీ సీట్ల భర్తీకి స్పాట్ కౌన్సెలింగ్

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): మండలంలోని సుద్దపల్లి శివారులోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ఖాళీ సీట్ల భర్తీకి గురువారం (29న) స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ నళిని ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీలో ఎస్సీ-2, బైపీసీలో ఎస్సీ-1, బీసీ-2 సీట్లు ఖాళీలున్నాయని ప్రిన్సిపాల్ తెలిపారు. ఆసక్తిగల విద్యార్థినులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో హాజరుకావాలని వారు తెలిపారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,400	వెండి (కిలో)	90,200
22 క్యారెట్స్	68,635		

\- నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	గాజరుగడ్డ	30	50
బెండకాయ	15	30	పచ్చిమిర్చి	15	30
జీరకాయ	35	50	దోసకాయ	15	30
దొండకాయ	25	50	ఆలుగడ్డ	30	50
జిర్నిసుకాయ	50	70	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	30	50
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	80	120	కరివేపాకు	40	60
మెంతికూర	80	120	చామగడ్డ	40	60
కొత్తిమీర	150	200	గోరుచిక్కుడు	30	50
పుదీనా	50	75	చిక్కుడుకాయ	35	50
క్యాప్సికం	40	60			

\- సుభాష్‌నగర్

వెండితెర | తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	సరిపోదా శనివారం(తెలుగు) -10.10, 1.15, 4.20,7.30, 10.40
స్క్రీన్-2	మారుతినగర్(తెలుగు)-10.30 కమిటీ కుర్రోళ్లు(తెలుగు)-1.30,10.30 డిమోంటికాలనీ-2(తెలుగు)-4.30 స్త్రీ-2(హిందీ)- 7.30
స్క్రీన్-3	ఆయ్(తెలుగు)-10.35, 4.30, 10.15 తంగలాన్(తెలుగు)-1.30,7.15

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	సరిపోదా శనివారం(తెలుగు)- 9.00, 12.30,4.00,7.30,11.00
స్క్రీన్-2	స్త్రీ-2(హిందీ)-12.00,3.15,6.30, 9.45
స్క్రీన్-3	కాలం రాసిన కథలు(తెలుగు)-10.05 కమిటీకుర్రోళ్లు(తెలుగు)--1.00,10.40 తంగలాన్(తెలుగు)-4.15 ఆయ్(తెలుగు)-7.35
స్క్రీన్ -4	డిమోంటికాలనీ-2(తెలుగు)-12.50 10.10 ఆయ్(తెలుగు)-3.55 మారుతినగర్ సుబ్రమణ్యం (తెలుగు)-7.00
దేవి	సరిపోదా శనివారం(తెలుగు)
నటరాజ్	తంగలాన్(తెలుగు)
విజయ్	కమిటీ కుర్రోళ్ళు (తెలుగు)
లలితామహాల్	మిస్టర్ బచ్చన్(తెలుగు)